నెం.334/ ఎ4/ వైయం/ 2021

యానాం మునిసిపాలిటి

యానాం

దీ.11.06.2021.

**మార్కెట్టు ఆశీలు వేలం ప్రకటన**

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా యానాం మునిసిపాలిటికి చెందిన మార్కెట్టు ఆశీలు మరియు యానాం ప్రాంతములో తోపుడు బండ్లు, సైకిల్, రోడ్డు సైడు వివిధ రకాల వ్యాపారస్తులు మరియు యానాం లోపలికి గృహ నిర్మాణమునకు సంబంధించిన సామాగ్రి రవాణా చేయు వాహనముల నుండి దీ.01-07-2021 నుండి దీ.30-06-2022 వరకు వసూలు చేసుకొనుటకు దీ.23.06.2021 ఉదయం 11.00 గంటలకు ప్రాంతీయపరిపాలనాధికారి కార్యాలయము నందు బహిరంగ వేలం పాట జరుగును. కావున పాటదారులు ఈ దిగువ పొందపరచిన సర్టిఫికెట్లతో హాజరు కావలసిందిగా కోరడమైనది. పూర్తి వివరములకు మునిసిపల్ ఆఫీసు పనివేళలలో తెలుసుకొనవలెను.

ఈ క్రింది సర్టిఫికెట్లు పాట రోజున (దీ.23-06-2021) పాట సమయమునకు గంట (అనగా ఉదయం 10.00 గంటలకు) ముందుగా ఆఫీసు నందు ఇవ్వవలయును, లేనిచో వేలంపాటకు అర్హులు కారు.

1. వేలంపాటకు రూ.11,00,000/- సాల్ వెన్సి సర్టిఫికెట్ రెవెన్యూ డిపార్టుమెంట్ నుండి.
2. క్రిమినల్ కేసులు లేవని పోలీసువారి నుండి సర్టిఫికెట్.
3. మునిసిపాలిటిలో ఏమి బకాయిలు లేవని సర్టిఫికెట్.
4. ఇ.యం.డి (EMD) రూ.10,000/- (దరావత్తు)
5. నెగ్గిన పాటదారుడు రూ.2,00,000 సొమ్మును (రిజర్వు పెట్టుబడి) చెల్లించవలెను. ఈ సొమ్మును వేలం పాట కాలం ముగిసిన తరువాత పాటదారునికి తిరిగి ఇచ్చివేయబడును.
6. నెగ్గిన పాటదారుడు మొత్తం సొమ్మును ప్రతి నెల వారీగా వాయిదా సొమ్మును చెల్లించవచ్చును మరియు ఒక వేళ పాటదారుడు సమయానికి పాట వాయిదా సొమ్మును కట్టలేని యెడల బాకీ సొమ్ముకు అదనంగా 9% వడ్డీగా అపరాధ రుసుముతో కలిపి చెల్లించవలెను.
7. వేలం పాట కాలమందు ఏదైనా ప్రకృతి వైపరీత్యములు మరియు మహమ్మారి పరిస్థితులు తలెత్తినా పాటదారునికి ఏ విధమైనా రాయితీలు/మినహాయింపులు ఇవ్వబడవు.

**మార్కెట్టు వసూలు పరిధి**

| | | |
|---|---|---|
| తూర్పు | : | సావిత్రినగర్ వరకు |
| పడమర | : | కనకాలపేట వరకు |
| ఉత్తరము | : | మెట్టకూరు, గణపతినగర్ వరకు |
| దక్షిణము | : | పెర్రిరోడ్డు వరకు |

ఇట్లు

(జి. గౌరిసరోజ)

కమీషనర్

కు :-

యానాంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయముల ప్రకటన బోర్డులకు.